GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✱ HYDERABAD ✱ BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# గీతం వేదికగా "ఎపి బయో" అంతర్జాతీయ సదస్సు

### 10, 11 తేదీలలో ప్రఖ్యాత శాస్త్రవేత్తల రాక

ఆంధ్రప్రదేశ్ లో బయోటెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో జరుగుతున్న ప్రణాళికాయుత కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో గీతం విశ్వవిద్యాలయం వేదికగా "ఎపి బయో-2017" పేరిట అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు తెలియజేశారు. మంగళవారం తేది: 08-08-2017 న గీతం సిటీ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ మల్‌హోత్రా సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.గణపతి లతో కలిసి సదస్సు నేపధ్యాన్ని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డవలప్‌మెంట్ బోర్డు, గీతం విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో స్టాన్‌ఫర్డ్ వంటి ప్రఖ్యాత సంస్థలతో పాటు దేశంలోని పలు ప్రముఖ పరిశోధనా కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు పాల్గొనున్నారని వైస్-ఛాన్సలర్ తెలిపారు. బయోటెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోందని ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో బయోటెక్నాలజీ రంగంతో పాటు వ్యవసాయ, సముద్ర సంబంధ ఉత్పత్తుల రంగంలో బయోటెక్నాలజీ పాత్ర, జీవ శాస్త్రాలు, ప్రజారోగ్యం, ఔషధ రంగంకు సంబంధించిన అంశాలపై శాస్త్రవేత్తలు ప్రసంగిస్తారని తెలిపారు. ఔషధ రంగం పై ప్రత్యేక చర్చలు ఉంటాయన్నారు. సదస్సులో యువ శాస్త్రవేత్తలకు ప్రత్యేక చర్చాగోష్ఠి ఉంటుందని పేర్కొన్నారు. సదస్సులో రెండవ రోజైన 11 వ తేదిన బయోటెక్నాలజీ, ఫార్మశీ పరిశ్రమలకు చెందిన సిఇఓ లతో సమావేశం ఉంటుందన్నారు.

**సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా గీతం విశ్వవిద్యాలయం గుర్తింపు:**

ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డవలప్‌మెంట్ బోర్డు సిఇఓ అధ్యక్షతన ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ ఫర్ లైఫ్ సైన్సెస్ అండ్ అడ్వాన్స్‌డ్ బయోటెక్నాలజీ రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలలో పరిశీలించిన మీదట గీతం విశ్వవిద్యాలయాన్ని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా గుర్తించిందని వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు తెలియజేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేశామని వెల్లడించారు. రానున్న సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌ను బయోటెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయడానికి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ద్వారా కృషి చేస్తామన్నారు. దీనికి అవసరమైన మేధో సహకారాన్ని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిపుణులు డాక్టర్ సంజయ్ మల్‌హోత్రా అందిస్తారని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు. బయోటెక్నాలజీ రంగంలో గీతం విశ్వవిద్యాలయం పరిశోధకులు ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్వహించారని తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో జరిగే ఎ.పి. బయో అంతర్జాతీయ సదస్సులో జరిగే తీర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు.

**తేది: 08-08-2017,** ఎన్.వి.నరసింహం
**విశాఖపట్నం.** పత్రికా సంబంధాల అధికారి